క్లుప్తంగా

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ రాజాబాబు, జేసీ అపరాజితసింగ్

చిలకలపూడి(మచిలీపట్నం): క్రీడల్లో మరింతగా రాణించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆకాంక్షించారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ హాల్లో నాగాయలంకకు చెందిన ఇద్దరు క్రీడాకారులను కలెక్టర్ సోమవారం ఘనంగా సత్కరించారు. నాగాయలంకు చెందిన నాగిడి సాంబశివరావు కుమార్తెలు గాయత్రి, భార్గవి కియా కింగ్, కినోయింగ్ క్రీడల్లో ఇటీవల రాణించి జాతీయ స్థాయి పతకాలను పొందారు. ఈ నేపథ్యంలో.. క్రీడాకారులను జిల్లా చీఫ్ కోచ్ ఝాన్సీలక్ష్మి కలెక్టర్‌కు పరిచయం చేస్తూ వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో వారిని జేసీ అపరాజితసింగ్, డీఆర్వో పెద్ది రోజా, ఆర్డీవో ఎం.వాణి తదితరులు అభినందించారు.

నేడు లంకభూములకు పట్టాల పంపిణీ

మోపిదేవి: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు సీ క్లాస్ లంకభూములకు ఐదేళ్ల కాల పరిమితితో లీజు పద్ధతిలో లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కె.నవీన్‌కుమార్ తెలిపారు. అవనిగడ్డ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పట్టాలు అందజేయనున్నట్లు చెప్పారు. మండలంలో మొత్తం 1,009 మంది రైతులకు.. 272.42 ఎకరాలకు పట్టాలు అందజేస్తారని వివరించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మచిలీపట్నంటౌన్: నగరంలోని చిలకలపూడి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 21వ తేదీ మంగళవారం సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఈఈ ఎం.భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. చిలకలపూడి, సర్కారుతోట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం

పెడన: పట్టణంలోని శ్రీబొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాత సహకారంతో నడిపిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం మునిసిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి ప్రారంభించారు. నాగకుమారి మాట్లాడుతూ కళాశాలలో ఏటా దాతల సాయంతో విద్యార్థులకు వంద రోజుల భోజన పథకంలో భోజనం అందించడం అభినందనీయమన్నారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సైదా మాట్లాడుతూ ఈ పథకంతో పౌష్టికాహారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, వార్డు కౌన్సిలర్లు పిచ్చుక సతీష్‌బాబు, ఉమ్మిటి తనూజ, మెట్ల సుబ్రహ్మణ్యం, కళాశాల లైబ్రరీ సైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి తదితరులు పాల్గొన్నారు.

24న కౌన్సిల్ సమావేశం

మచిలీపట్నంటౌన్: నగరపాలక సంస్థ సాధారణ సమావేశం ఈ నెల 24వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ సోమవారం తెలిపారు. నగరపాలక సంస్థ సమావేశ హాల్లో జరిగే సమావేశానికి కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని పేర్కొన్నారు. సమావేశంలో 23 అంశాలకు సంబంధించిన అజెండాపై చర్చించి ఆమోదించనున్నట్లు వివరించారు.

ఒకేషనల్ ట్రైనింగ్‌కు విద్యార్థినులు

మచిలీపట్నంటౌన్: స్థానిక లేడియాంప్తిల్ ప్రభుత్వ బాలికల కళాశాలలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సు చదువుతున్న ఇంటర్ విద్యార్థినులకు నగరంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం ఒకేషనల్ ట్రైనింగ్ ప్రారంభించారు. నగరంలోని కృష్ణా జిల్లా కో–ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్, వాణిజ్యశాఖ, ఫిషరీస్, ఎంపీడీవో కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్, బీసీ కార్పొరేషన్ నగరంలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తదితర కార్యాలయాల్లో ఒకేషనల్ ట్రైనింగ్ కోర్సు చేయడానికి విద్యార్థులు వెళ్లారు. 31 పని దినాల్లో శిక్షణ పూర్తి చేస్తారని ప్రిన్సిపాల్ ఆనందకుమార్ తెలిపారు. కేడీసీసీ బ్యాంక్‌లో శిక్షణకు విద్యార్థినులు వెళ్లగా వారికి బ్యాంక్ సీఈవో శ్యామ్‌మనోహర్, జీఎం చంద్రశేఖర్ అవగాహన కల్పించారు.

ఆర్థిక సాయం

మచిలీపట్నంటౌన్: నగరంలోని 38వ డివిజన్‌లో ఇటీవల మృతి చెందిన వైఎస్సార్ సామాజిక పెన్షనర్ నాళం శాంతకుమారి కుటుంబాన్ని తోటి పింఛనర్లు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. పెన్షనర్లు వారి పింఛను నుంచి రూ. 100 సేకరించగా వచ్చిన రూ. 20వేలను శాంతకుమారి కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ ఇన్‌చార్జ్ ఎస్.నరసింహగుప్తా, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ ఎస్.రేణుకారాణి, వైఎస్సార్ సీపీ నాయకుడు పచ్చిగోళ్ల కొండలరావు ఈ మొత్తాన్ని అందజేశారు.

నిటలాక్షునికి నీరాజనం

ఘనంగా కార్తిక పూజలు

మచిలీపట్నంటౌన్: నిటలాక్షునికి భక్తజనం ప్రత్యేక పూజలు చేశారు. శివుడికి ప్రీతికరమైన కార్తిక మాసంలో మొదటి సోమవారం నగరంలోని పలు శివాలయాల్లో భక్తులు ప్రత్యేక అభిషేకాలు చేశారు. తెల్లవారుజామున అభ్యంగన స్నానాలు ఆచరించి ఆలయాల్లో దీపారాధనలు చేశారు. నగరంలోని రాబర్ట్‌సన్‌పేటలో రామలింగేశ్వరస్వామి ఆలయంతో పాటు గొడుగుపేట, బచ్చుపేట శివాలయాలు, ఖోజ్జిల్లిపేట, చింతగుంటపాలెం నాగేశ్వరస్వామి ఆలయాలు, జోడుగుళ్లు, మాచవరం, గాంధీబొమ్మ శివాలయాల్లో కూడా ప్రత్యేక పూజలు జరిగాయి.

నాగాయలంక: స్థానిక శ్రీరామ పాదక్షేత్రం ఘాట్ వద్ద కృష్ణానదిలో తెల్లవారుజాము 3గంటల నుంచే భక్తజనం, అయ్యప్ప భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పుణ్యస్నానాలు చేశారు. శ్రీరామలింగేశ్వర శివలింగానికి అధిక సంఖ్యలో భక్తులు స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. తొలుత క్షేత్రం చైర్మన్ దంపతులు ఆలూరి శ్రీనివాసరావు దంపతులు మండపంలో అభిషేక పూజలు జరిపారు. నదిలో తాము వదిలిన కార్తిక దీపాలు విఘ్నాలు లేకుండా ఎక్కువ దూరం వెళ్లాలని మహిళలు ఆసక్తిగా తిలకించారు. గ్రామంలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలోని నగరేశ్వరస్వామి ఆలయంలో కమిటీ చైర్మన్ చిట్టా సాంబశివరావు పర్యవేక్షణలో అర్చకుడు కొల్లిపర సుబ్బారావు బ్రహ్మత్వంలో అధిక సంఖ్యలో క్తులు అభిషేకాలు చేశారు. సంగమేశ్వరం శ్రీగంగాపార్వతీ సమేత సంగమేశ్వర స్వామి దేవస్థానం, గణపేశ్వరంలోని శ్రీదుర్గా గణపేశ్వర స్వామి ఆలయం, టి.కొత్తపాలెం భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామిని భక్తులు అధికసంఖ్యలో దర్శించుకుకున్నారు.



మచిలీపట్నంలో పరమేశ్వరుడి దర్శనానికి బారులు తీరిన భక్తజనం



రామలింగేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కోడూరు: కోడూరు పార్వతి సమేత సోమేశ్వరస్వామివారి ఆలయంలో లింగాకారుడికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. విశ్వనాథపల్లి కాశీవిశ్వేశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకారం చేశారు. లింగారెడ్డిపాలెం గోకర్ణేశ్వరస్వామి, మాచవరం రామేశ్వరస్వామి, సాలెంపాలెం అగస్తేశ్వరస్వామి, వేణుగోపాలపురం అమరలింగేశ్వరస్వామి, పిట్టల్లంక బాలనాగేశ్వరస్వామి, హంసలదీవి కాశీవిశ్వేశ్వర స్వామివారి ఆలయాల్లో స్వామివార్లకు పంచామృతాభిషేకాలను భక్తిప్రపత్తులతో నిర్వహించారు.

కోనేరుసెంటర్: ఎస్ఎన్ గొల్లపాలెంలోని శ్రీ ఉమా సమేత సోమేశ్వరస్వామి వారిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) సతీమణి జయసుధ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారికి నూతన వస్త్రాలను సమర్పించారు.

గూడూరు: గూడూరులోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తులు ఆకాశ దీపాలు వెలిగించారు.

మోపిదేవి: స్థానిక శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో పలువురు మహిళా భక్తులు ప్రమిదల్లో దీపాలు వెలిగించి శివధ్యానం చేశారు. ఆలయ ఏసీ ఎన్ఎస్ చక్రధరరావు ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పెడన: పట్టణంలోని శ్రీగంగాపార్వతీ సమేత అగస్తేశ్వరస్వామి దేవస్థానంతో పాటు శ్రీశ్యామలాంబ సమేత సోమేశ్వరాలయం, బ్రహ్మపురంలోని శ్రీచాదేశ్వరి దేవి ఆలయం, మండలంలోని ఉరివిలో సోమేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారు.



ప్రత్యేక అలంకారంలో విశ్వనాథపల్లి కాశీవిశ్వేశ్వరుడు



కార్తిక వత్తులు వెలిగిస్తున్న పూజలు

సుబ్రహ్మణ్యేశ్వరుడి సన్నిధిలో కేడీసీసీబీ చైర్‌పర్సన్ పద్మావతి



మోపిదేవి: శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కేడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్, ఆర్‌బీసీ జోనల్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి సోమవారం దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ఆలయ ప్రదక్షణ చేసిన ఆమె నాగపుట్టలో పాలు పోసి మొక్కుబడి చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు బుద్దు సతీష్ శర్మ, మూర్తి స్వామివారికి అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ సూపరిటెండెంట్ బొప్పన సత్యనారాయణ స్వామివారి లడ్డు, ప్రసాదం అందించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. కామిశెట్టి శివనాగేశ్వరరావు, అభిషేకరావు పాల్గొన్నారు

● **కోడూరు:** అభినవ మేల్కోటగా పేరుగాంచిన ఉల్లిపాలెం గోదా, రాజ్యలక్ష్మీ సమేత శ్రీమన్నారాయణస్వామిని కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి సోమవారం దర్శించుకున్నారు. స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచి వెర్రీ పావని, సంఘ చైర్‌పర్సన్ కటకం కుటుంబరావు, నేతలు, సిబ్బంది పాల్గొన్నారు.

33వ డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

మచిలీపట్నంటౌన్: నగరంలోని 33వ డివిజన్‌లో రెండో రోజైన సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), కార్పొరేటర్ మీర్ అస్గర్‌అలీతో కలిసి ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తామని కిట్టు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ముగ్గురు ఎంపీడీవోలకు మండలాలు కేటాయింపు



చిలకలపూడి(మచిలీపట్నం): గ్రూప్–1లో ఎంపికై ఉమ్మడి కృష్ణాజిల్లాకు కేటాయించిన ముగ్గురు ఎంపీడీవోలకు మండలాలను కేటాయిస్తూ జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, సీఈవో జ్యోతిబసు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డి.దినతేజ్‌ను కలిదిండి, ఎం.శ్రీసాయిహర్ష పెనుగంచిప్రోలు, టి.అనూహ్య ఘంటసాల మండలాలకు కేటాయిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వారు హారికకు పుష్పగుచ్ఛాలు అందజేశారు.

సంక్షేమ పథకాలతో పేదలు సంతృప్తి

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు

పెదప్రోలు(మోపిదేవి): సంక్షేమ పథకాలతో పేదలు సంతృప్తి చెందుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. పెదప్రోలు గ్రామ సచివాలయం వద్ద సోమవారం పల్లెకుపోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రజలకు ఉపయోగపడిన వివరాలు డిస్ ప్లే బోర్డు ద్వారా అందించామన్నారు. ఇంకా అర్హులు ఉంటే వారికి కూడా న్యాయం చేయడానికి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పేదల బాధలు, కష్టాలు తెలిసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి దీవించాలని కోరారు. అనంతరం గ్రామంలో ఇంటింటా లబ్ధిదారులకు అందిన పథకాలను చదివి వినిపించారు. లబ్ధిదారులు సంతృప్తి పొందితే హామీల అమలును బుక్‌లెట్‌లో స్టాంపులు వేయించి తీసుకుంటున్నామని తెలిపారు. తొలుత పార్టీ జెండాను ప్రధాన సెంటర్లో ఆవిష్కరించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ ఆదిరాంబాబు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, నోడల్ అధికారి విద్యాసాగర్, పార్టీ మండల అధ్యక్షుడు గరికిపాటి వెంకటేశ్వరావు, మండల సచివాలయ కన్వీనర్ కోసూరు శివనాగమల్లేశ్వరావు, ఏఎంసీ డైరెక్టర్ పరమేశ్వరి, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు పాల్గొన్నారు.

కోడూరు: కోడూరు–3 సచివాలయం వద్ద సోమవారం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ లబ్ధి బోర్డును అధికారులు, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించారు. అనంతరం పల్లెనిద్ర చేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎస్సీసెల్ మండల కన్వీనర్ వెన్నా ప్రసాద్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయంలో డిస్ ప్లే బోర్డు ప్రదర్శించిన అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి, అధికారులు

చల్లపల్లి: స్థానిక గ్రామ సచివాలయం–4 ఆవరణలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శీరం వెంకట సత్యనారాయణ (నాని) పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చేకు చిన రాట్నాలు, ఏపీ ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ దిల్‌షాద్ నజరానా, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, జేసీఎస్ మండల కన్వీనర్ యడ్ల జగదీష్, ఎంపీటీసీ మోపిదేవి ద్వారకానాథ్, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు నాగ సీతారామారావు (ఫణి) తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నంటౌన్: సంక్షేమ పాలన మళ్లీ కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని 8వ డివిజన్‌లో సోమవారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ శ్రీరాం చిన్నా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పేర్ని కిట్టు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ డెప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ గాడెల్లి డేవిడ్ శామ్యూల్, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్లు గూడవల్లి నాగరాజు, మేకల సుబ్బన్న, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు.



సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

నాగాయలంక: ఏపీకి జగనే ఎందుకు కావాలంటే, పల్లెకుపోదాం కార్యక్రమం సోమవారం మండలంలోని రేమాలవారిపాలెం సచివాలయ పరిధిలో నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరక్టర్ మద్ది చిన్నారి, డీసీఎంఎస్ డైరక్టర్ రేమాల సుబ్బారావు(బెనర్జి), వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భోగాది శేషగిరిరావు తదితరులు మాట్లాడారు. పార్టీ పతాకాలు ఆవిష్కరించారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు ముమ్మారెడ్డి వెంకట సాంబశివరావు(చంటి), తోట సాయిబాబు, డీజీ మాజీచైర్మన్ బీసాబత్తునిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను: నిడమర్రు –2 సచివాలయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రత్నకుమారి, పార్టీ మండల కన్వీనర్ వెంకట్రాజు, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ భూపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలోని గ్రంథాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ జిల్లా కేంద్ర గ్రంథాలయ సమావేశ హాలులో సోమవారం జరిగింది. విశ్రాంత చరిత్ర అధ్యాపకుడు ఎస్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎంవీడీటీ నగేష్, రచయిత సాంబశివరావు, ప్రభాకరరావు, గ్రంథపాలకులు వై. జయలక్ష్మి, డి.వాసవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జమలపూర్ణమ్మ, నగేష్‌లను, అతిథులను గ్రంథాలయ సంస్థ సిబ్బంది సన్మానించారు.

పెడన: గ్రంథాలయ సంస్థ ద్వితీయశ్రేణి పెడన శాఖ ఆధ్వర్యంలో జరిగిన ముగింపు వేడుకల్లో 61 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ రౌతుల ప్రసాద్, ఎంఈవో హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పెడన: గ్రంథాలయ వారోత్సవాల్లో జరిగిన వివిధ పోటీల్లో గెలుపొంది బహుమతులను అందుకున్న వారిలో కళాంజలి హైస్కూలు విద్యార్థులు ఎక్కువ మంది కైవసం చేసుకున్నారని కళాంజలి ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి బహుమతులు అందజేశారు. నందమూరు శ్రీవాసవి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన వేడుకల్లో కరస్పాండెంట్ కుమార్‌బాబు, ప్రిన్సిపాల్‌డాక్టర్ బీఆర్ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ జమలపూర్ణమ్మ

కోడూరు: స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిపుష్పలత అధ్యక్షతన జరిగిన సభలో జెడ్పీటీసీ సభ్యుడు యాదవరెడ్డి వెంకటసత్యనారాయణ మాట్లాడారు. ఎస్ఐ రాజేంద్రప్రసాద్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ పరిశె మాధవరావు పాల్గొన్నారు.

రావివారిపాలెం(మోపిదేవి): స్థానిక గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో కావూరి కోదండరామయ్య, కంఠంనేని కుటుంబరావు, గ్రంథాలయం చైర్మన్ బొందలపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి: స్థానిక లైబ్రరీలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ జరిగింది. విజేతలకు సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంఈఓ పి.వెంకటేశ్వరరావు, లైబ్రేరియన్ కే.గణేష్ కుమార్ బహుమతులు అందచేశారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కైతేపల్లి దాస్, జీవీ తాతారావు, లక్ష్మీపురం లైబ్రేరియన్ టి.రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: స్థానిక గ్రంథాలయంలో సోమవారం జరిగిన ముగింపు కార్యక్రమంలో పలు పోటీల్లోని విజేతలకు ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, గ్రంథాలయ అధికారి జె భాగ్యారావు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తోట గణేష్, డాక్టర్ శంకరానంద్, రిటైర్డ్ టీచర్ కె చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాలలో: ఘంటసాల గ్రంథాలయంలో ఎంపీపీ వేమూరి రజనీకుమారి విజేతలకు బహుమతులు అందించారు. గ్రంథాలయ అధికారి శరత్‌కుమార్, వ్యవసాయ క్షేత్రం వైస్ ప్రిన్సిపాల్ లహరి, సర్పంచ్ బి వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి: బంటుమిల్లి, అర్తమూరు శాఖ గ్రంథాలయాల్లో జరిగి పలు పోటీల్లో విజేతలకు గ్రంథాలయాల నిర్వాహకులు దుర్గ, పుష్ప బహుమతులు అందజేశారు.

గూడూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో విజేతలకు ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబులు బహుమతులు ప్రదానం చేశారు. సర్పంచి లింగం సులోచనా రాణి, రైల్వే బోర్డు సభ్యుడు మోటేపల్లి రత్నారావు తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక: స్థానిక తృతీయ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి జెడ్పీటీసీ సభ్యుడు మోకా బుచ్చిబాబు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి నివాళులర్పించారు. జెడ్పీ ఉన్నత పాఠశాల, విద్యాభారతి, స్కాలర్స్, ఎంపీ ప్రాథమిక పాఠశాలల నుంచి 170 మంది విద్యార్థులు చిత్రలేఖనం, వకృత్వ పోటీల్లో పాల్గొన్నారని గ్రంథాలయాధికారి డి.రామ కృష్ణ హరినాథ్ చెప్పారు.

రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలకు పెడన విద్యార్థినులు

పెడన: స్థానిక బొడ్డు జ్ఞానకోటయ్య జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు అండర్–17 రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.ఉష సోమవారం తెలిపారు. ఈ నెల 17న విజయవాడలో జరిగిన జిల్లా స్థాయి అండర్ –17 త్రో బాల్ పోటీలకు పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థినులు విశేష ప్రతిభ చూపి కృష్ణా జిల్లా జట్టుకు వి.తేజప్రవల్లిక, పి రమ్య ఎంపికయ్యారని పేర్కొన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన పీడీలు నాగలక్ష్మి, ఉషశ్రీ, శాస్త్రిలను పాఠశాలలో అభినందించినట్లు హెచ్ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కేపీ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవాలి

మచిలీపట్నంటౌన్: టీబీ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకుని వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ కంట్రోల్ ఆఫీసర్ అంబటి వెంకట్రావు అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సహకారంతో జిల్లాలోని టీబీ వ్యాధిగ్రస్తులు స్థానిక మల్కాపట్నంలోని టీబీ ఆసుపత్రి వద్ద పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ డెప్యూటీ జనరల్ మేనేజర్ కేవీఎల్‌జే చౌదరి, ప్రైవేటు, పబ్లిక్ మానిటర్ మధు, డాట్ ప్లస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి, సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ విజయగౌరి, హెల్త్ విజిటర్లు కేవీవీ ప్రసాద్ బాబు, కేవీఎస్ సుధాకర్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం పని చేయాలి

నాగాయలంక: కోపతాపాలకు అతీతంగా సామాజిక న్యాయం కోసం పని చేయాలని దక్షిణ భారత కాపు జేఏసీ కన్వీనర్ దాసరి రాము అన్నారు. మండల శ్రీకృష్ణ దేవరాయ కాపుసంక్షేమ సాంఘిక సేవా సంఘం ఆధ్వర్యాన సోమవారం స్థానిక టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో కాపు కార్తిక వన సమారాధన సమావేశం జరిగింది. సంఘం అధ్యక్షుడు భోగాది సోమశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ ఏ కులం వారైనా సమాజ హితాన్ని కోరుకుంటూ తమ అభ్యున్నతికి పాటుపడాలని, కాపులు రాజ్యాధికారం పొందాలంటే అన్ని బడుగు బలహీన వర్గాలతో కలసి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బండ్రెడ్డి రామకృష్ణ(జేఎస్‌పీ), మండలి వెంకట్రామ్(టీడీపీ) మండల కాపు సంఘం ఉపాధ్యక్షుడు తోట శ్రీనివాసరావు, రేమాల సుబ్బారావు, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, మద్ది చిన్నారి, బీసాబత్తుని ప్రసాద్, కోటేశ్వరరావు, మెండు లక్ష్మణరావు, ఉదయభాస్కర్, భోగాది శివ విష్ణువర్ధన్, రాంబాబు, మురారి. సంఘం ఆహ్వాన కమిటీ ప్రతినిధులు తోట శ్రీనివాసరావు, ఆర్‌కే నాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి, ఇతర కాపు ప్రముఖులు

భక్త మార్కండేయ హరికథ

మచిలీపట్నంటౌన్: కార్తిక మాసం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం ఈడేపల్లి జోడుగుళ్లలో హరికథ కాలక్షేపం జరిగింది. భక్త మార్కండేయ అంశంపై మడమల రాంబాబు, భగవతితో కార్యక్రమాన్ని నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ మన గుడి కార్యక్రమంలో భాగంగా హరికథను నిర్వహించారు.

పెదపారుపూడి సర్పంచ్‌కు డీపీవో నోటీసు

చిలకలపూడి(మచిలీపట్నం): పెదపారుపూడిలో మంచినీటి చెరువులో దేవాలయ నిర్మాణంపై పెదపారుపూడి సర్పంచ్ చప్పిడి సమీర, పాలకవర్గానికి జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వరనాయక్ నోటీసు ఇచ్చారు. గ్రామంలోని ఆర్.ఎస్. నెంబరు 366లో సుమారు 10.70 ఎకరాల విస్తీర్ణంలోని పంచాయతీ చెరువులో సుమారు 25 సెంట్లు ఉన్నచిన్న చెరువులో అనుమతులు పొందకుండా సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా గంగాపార్వతీదేవి సమేత జ్ఞాన మహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణాన్ని ఆపాలని నోటీసు జారీ చేశారు.

అనుమతి కోరుతూ వినతి

పెదపారుపూడిలో దేవాలయం నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని సోమవారం స్పందన కార్యక్రమంలో సర్పంచ్ చప్పిడి సమీర, గ్రామానికి చెందిన గారపాటి వీరనాగబాబు, వెనిగండ్ల వెంకట్రావు తదితరులు కలెక్టర్‌కు అర్జీ ఇచ్చారు. కలెక్టర్ రాజాబాబు స్పందిస్తూ చెరువు ప్రదేశంలో ఆలయ నిర్మాణం చేయకూడదని, అనుమతుల విషయాన్ని పరిశీలిస్తానని వారికి తెలిపారు.

3న ఎన్ఎంఎంఎస్ పరీక్ష

పెడన: జాతీయ ఉపకార వేతన పరీక్ష నేషనల్ మీన్స్–కం–మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఈ ఏడాది 2023 డిసెంబర్ 3వ తేదీ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరుగుతుందని కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్యార్థుల హాల్ టికెట్లను ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయం వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీఎస్ఈ.ఏపీ.జీవోవీ.ఇన్‌లో స్కూల్ లాగిన్‌లో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.